# పిల్లల కొరకు బైబిలు

బహుమతులు



## అగ్నివంటి మనుష్యుడు

వ్రాసిన వారు: Edward Hughes

వివరించిన వారు: Lazarus; Alastair Paterson

ద త్తత చేస ుకు న్న వారు: E. Frischbutter

అనువాద ము చేసినవారు: Paul Prabhakar P.

స మర్పించు వారు: Bible for Children
www.M1914.org

©2021 Bible for Children, Inc.
అనుమతి: ఈ కథను మీరు అమ్మనంత వరకు దీనిని ముద్రించుటకు మరియు అనుకరించుటకు హక్కు కలదు.

అనతికాలములోనే ఇశ్రాయేలు ప్రజలు దేవుని యొద్దనుండి తొలగిపోయారు. ఇశ్రాయేలు రాజు రాణిలు కూడా దేవుని విసర్జించారు. ఎంతటి భయంకరమైన పరిస్థితి! ప్రజలు కూడా దేవునినుండి తొలగిపోయి అన్యదేవతలను పూజించారు. వారెవరైనా దేవుని ప్రేమించారా?



అవును, ఇశ్రాయేలు ప్రజలలో కొందరు దేవుని యదార్థముగా ప్రేమించేవారు మిగిలియున్నారు. ఒక దినాన వారిలో ఒకనితో దేవుడు మాట్లాడాడు. అతని పేరు ఏలీయా.



ఏలీయా దుష్టుడైన ఆహాబు
రాజుతో- "ఇశ్రాయేలు దేవుడైన
యెహోవా జీవముతోడు
యీసంవత్సరములలో
మంచైనను వర్షమైనను
పడదని" సెలవిచ్చాడు.
అంటే దేవుడు
కరవు చేత
శిక్షించబోతున్నాడు.
ఇశ్రాయేలీయులు
దుష్టత్వమును
జరిగించినప్పుడు
దేవుడు వారిని
విడిచిపెట్టలేదు.





ఆహాబును హెచ్చరించిన తరువాత దేవుడు ఏలీయాను కెరీతు వాగు దగ్గర ఉండమని ఆదేశించాడు. దేవుడు కాకుల ద్వారా ఏలీయాకు ప్రతి ఉదయము సాయంత్రము ఆహారమును అనుగ్రహించాడు. వాగులోని నీటిని ఏలీయా త్రాగేవాడు.



దేశమంతటిలో
ఎక్కడ వర్షములేనందున ఆ వాగు త్వరలోనే ఎండిపోయింది. దేవుడు చెప్పిన మాట స్పష్టముగా నెరవేరింది. దేశములో ఎక్కడ నీరు దొరకనందున పంటలు ఎండిపోయాయి. అక్కడ ఉన్న కొంచెము నీరు కూడా ఎండిపోతే తన పరిస్థితి ఎలా ఉంటుందో ఏలీయా ఆలోచించుకొనియున్నాడేమో!



దేవుడు ఏలీయాతో-
"నీవు సారెపతుకు పోయి
అచ్చట ఉండుము; నిన్ను
పోషించుటకు అచ్చటనున్న
ఒక విధవరాలికి నేను
సెలవిచ్చాను" అని చెప్పాడు.
తన సేవకుని అవసరతలు
దేవునికి తెలుసు.



కాని దేవుడు ఒక క్రొత్త
విధానములో ఏలీయాకు
సహాయము చేస్తున్నాడు.
ఏలీయా దేవునికి పూర్తి
విధేయతను చూపాడు.
ఏలీయా సారెపతుకు పోయి
పట్టణపు గవిని యొద్దకు
రాగా ఒక విధవరాలు కట్టెలు
ఏరుచుండుట చూశాడు.

త్రాగుటకై పాత్రలో కొంచెము నీళ్లు నాకు
తీసుకురమ్మని ఏలీయా ఆమెతో చెప్పాడు.
ఆమె నీళ్లు తేబోవుచుండగా నాకొక
రొట్టెముక్కను కూడా తెమ్మని
చెప్పాడు. అప్పుడు ఆ విధవరాలు
ఏలీయాతో తొట్టెలో పట్టెడు
పిండి బుడ్డిలో కొంచెము
నూనెయు తప్ప ఏమియు
లేదని చెప్పింది.



నేను నాకుమారుడు
చావకమునుపు
యింటికిపోయి వాటిని
నాకును నాబిడ్డకును సిద్ధము
చేసికొనవలెనని కొన్ని పుల్లలు
ఏరుకొనుటకు వచ్చానని ఆమె
ఏలీయాకు చెప్పింది.



అప్పుడు ఏలీయా ఆమెతో- "భయపడవద్దు, మొదట నాకొక అప్పము చేసి నాయొద్దకు తీసికొనిరమ్ము, తరువాత నీకును నీబిడ్డకును అప్పములు చేసికొనుము" అని చెప్పాడు. "భూమిమీద వర్షము కురిపించునంతవరకు తొట్టిలో ఉన్న పిండి తక్కువకాదు, బుడ్డిలో నూనె అయిపోదని దేవుడు సెలవిచ్చుచున్నాడని" ఆమెతో చెప్పాడు. ఆమె ఏలీయా చెప్పినట్లు చేయగా దేవుడు సెలవిచ్చిన ప్రకారము తొట్టిలో ఉన్న పిండి తక్కువకాలేదు, బుడ్డిలో నూనె అయిపోలేదు.



ఏలీయా ఆ విధవరాలి యింటిలో నివసించాడు. ఒక దినమున ఒక విచారకరమైన విషయం జరిగింది. విధవరాలి కుమారుడు చనిపోయాడు. ఏలీయా ఆ బాలుని శవమును తానున్న పై అంతస్తుకు తీసికొనిపోయి దేవునికి యిలా ప్రార్థించాడు. "నా దేవా, నా మొఱ్ఱ ఆలకించి చిన్నవానికి మరల ప్రాణమును రానిమ్మని ప్రార్థించాడు." ఎంత గొప్ప ప్రార్థన.



దేవుడు ఏలీయా ప్రార్థనను ఆలకించి ఆ బాలునికి మరల ప్రాణమును అనుగ్రహించాడు. ఏలీయా ఆ బాలుని విధవరాలికి అప్పగించాడు. అప్పుడు ఆమె ఏలీయాతో "నీవు దైవజనుడవై యున్నావనియు నీవు పలుకుచున్న యెహోవా మాట నిజమనియు నేనెరుగుదును“ అని చెప్పింది.



"నేను భూమిమీద మరల వర్షమును కురిపించబోతున్నాను" అని దేవుడు చెప్పిన మాటను చెప్పుటకై ఏలీయా రాజునొద్దకు వెళ్ళాడు.



ఆహాబు వద్దకు వెళ్ళడమా? అతని భార్య అనేకమంది దేవుని ప్రవక్తలను చంపించినది. కాని ఏలీయా దేవుని ప్రశ్నించకుండా రాజు వద్దకు వెళ్ళాడు.



ఇద్దరు మనుష్యులను ఏలీయా కలిసినప్పుడు ఏలీయా ఆహాబుతో- ఇశ్రాయేలు వారందరిని ఎనిమిది వందల యాబది మంది అబద్ధ ప్రవక్తలను కర్మెలు పర్వతముమీద సమకూర్చమని సవాలు విసిరాడు. ఏలీయా జనులందరి దగ్గరకు వచ్చి- "యెహోవా దేవుడైతే ఆయనను అనుసరించుడి,



బయలు దేవుడైతే అతనిని అనుసరించుడి" అని ప్రకటన చేశాడు.

అప్పుడు ఏలీయా వారితో రెండవ ఎద్దును నేను సిద్ధముచేసి క్రింద అగ్ని ఏమియు వేయకుండానే దానిని కట్టెల మీద ఉంచుదును. తరువాత మీరు మీ దేవత పేరునుబట్టి ప్రార్ధన చేయుడి, నేనైతే యెహోవా నామమున ప్రార్ధన చేయుదును. ఏ దేవుడు కట్టెలను తగులబెట్టుటచేత ప్రత్యుత్తరమిచ్చునో ఆయనే దేవుడని నిశ్చయించుదుము రండని ఏలీయా జనులందరితో చెప్పగా ఆ మాట మంచిదని వారందరు ప్రత్యుత్తరమిచ్చారు.



వారు ఉదయము మొదలుకొని సాయంకాలము వరకు-
బయలా, మా ప్రార్ధన వినమని దేవత పేరును బట్టి ప్రార్ధనచేసిరి గాని
ప్రత్యుత్తరమిచ్చువాడెవడును లేకపోగా వారు బలిపీఠము చుట్టు గంతులు
వేయసాగారు. రక్తము కారుమట్టుకు తమ శరీరములను కత్తులతో
కోసుకొన్నారు కాని అగ్ని వచ్చి ఆ అర్పణలను దహింపలేదు.





అప్పుడు ఏలీయా కట్టెలును
ఎడ్లను నిండులాగున
బలిపీఠమును నీటితో నింపి
ఈలాగు ప్రార్ధన చేశాడు-
నీవు దేవుడవై యున్నావని ఈ
ప్రజలు తెలుసుకొనునట్లు నా
ప్రార్ధన ఆలకించుమని
ప్రార్ధించగా అగ్ని దిగి కట్టెలను
రాళ్ళను బుగ్గిని దహించి
కందకమందున్న నీళ్ళను
ఆరిపోచేసింది."

అంతట జనులందరును దాని చూచి యెహోవాయే దేవుడు
అని కేకలు వేసిరి. ఒకనినైన తప్పించుకొనిపోనియ్యక
బయలు ప్రవక్తలను పట్టుకొనుడని ఏలీయా ఆజ్ఞ
యియ్యగా జనులు వారిని పట్టుకొన్నారు. అప్పుడు
ఏలీయా అబద్ధప్రవక్తలనందరిని పట్టుకొని చంపించాడు.
ఆహాబు ఎప్పుడో చేయాల్సిన పనిని ఏలీయా
ఇప్పుడు
చేశాడు.



అప్పుడు ఏలీయా ఆహాబుతో వర్షము కురవబోతోందని చెప్పాడు. చిన్న మేఘము కనిపించినది. మూడు సంవత్సరముల భయంకరమైన కరవు తరువాత వర్షము కురవబోతోందా?





అంతలో ఆకాశము
మేఘములతోను
గాలివానతోను కారు కమ్మి
వాన మోపుగా పడింది.
వర్షమును పంపుట ద్వారా
ఏలీయా పలికిన మాటలు
నిజమని దేవుడు ప్రజలకు
చూపించాడు. తాను
నిజమైన దేవుడినని ఆయన
నిరూపించుకున్నాడు.



ఆహాబు దేవునిని మరియు ఆయన సేవకుడైన ఏలీయాను ఘనపరచాడని నీవనుకుంటున్నావా? లేదు, అతని భార్యయైన యెజెబెలు ఏలీయాను చంపుటకు ప్రయత్నించింది. కాని ఏలీయా తప్పించుకొన్నాడు. చివరకు ఆహాబు యుద్ధములో గాయపడి ఘోరముగా చనిపోయాడు, అతని భార్యను అతని సేవకులు పైనుండి పడద్రోయగా ఆమె రాళ్లపైపడి చనిపోయింది.



మరి ఏలీయాకు ఏమి సంభవించినది?
ఒక దినమున దేవుడు అగ్ని రథములపై
ఏలీయాను కొనిపోయాడు. అగ్నివంటి
ఏలీయా సుడిగాలిలో ఆకాశమునకు
ఆరోహణమయ్యాడు.

# అగ్నివంటి మనుష్యుడు

ఈ కథను మనము బైబిలులో

1 రాజులు 17-19, 2 రాజులు 2వ అధ్యాయము

అధ్యాయములలో చూడగలము

“నీ వాక్యములు వెల్లడి అగుటతోడనే వెలుగుకలుగును”
కీర్తనలు 119:130

# ముగింపు

ఈ బైబిల్ కథ మనలను సృష్టించిన అద్భుతమైన దేవుని గురించి తెలియజేస్తుంది. ఆయన ఎవరో తెలుసుకోవాలని దేవుడు నిన్ను కోరుకుంటున్నాడు. మనము చెడుపనులు జరిగించి పాపము చేశామని దేవునికి తెలుసు. పాపమునకు శిక్ష మరణము, కాని దేవుడు నిన్ను బహుగా ప్రేమించి నీ పాపశిక్షను భరించుటకు తన ప్రియకుమారుడైన యేసును సిలువపై మరణించుటకు పంపాడు. ఆ తరువాత యేసు మరణమును జయించి పరలోకమునకు వెళ్లాడు. నీవు యేసుని నమ్మి నీపాపములను క్షమించమని అడిగినయెడల ఆయన నిశ్చయముగా క్షమించి నీయందు నివసించును. నీవు ఆయనతో యుగయుగములు జీవించెదవు.

ఇది నిజమని నీవు నమ్మినట్లయితే దేవునికి ఈలాగు ప్రార్థన చేయుము. ప్రియమైన దేవా, నీవు దేవుడవని నమ్ముచున్నాను. నా పాపములకొరకు యేసు మరణించి తిరిగిలేచెనని నమ్ముచున్నాను. దయతో నా పాపములను క్షమించి నా జీవితములోనికి వచ్చి యుగయుగములు మీతో ఉండుటకు నాకు నిత్యజీవమును ప్రసాదించుము. నీ బిడ్డగా జీవించుటకు మరియు నీకు లోబడుటకు నాకు సహాయము చేయుము. ఆమెన్!

ప్రతిదినము బైబిలు చదివి దేవునితో మాట్లాడుము.